TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం 22-09-2024

ప్రాంతీయ ప్రత్యేక అనుబంధం
Special

కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్



## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఈర్ల స్వరూప నియామకం

పెద్దపల్లి సెప్టెంబర్ 21
(తెలంగాణ వాణి ప్రతినిధి)

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఈర్ల స్వరూపను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం మార్కెట్ వైస్ చైర్మన్ గా కూర మల్లారెడ్డి ,డైరెక్టర్లు కొమ్ము కరుణాకర్, సోమ చంద్రయ్య, మడగోని శ్రీనివాస్, కొలిపాక కనకయ్య, వేగోపుల పెద్ద రాజేశం, పిట్టల కొమురయ్య , ఎండి.గౌస్ మియా ,గోపతి సదానందం, కొల్లూరి రామచంద్రం, తిప్పారపు ప్రభాకర్, ఎడ్ల మహేందర్ లను నియమించారు.

## ఆయన రూటే...
# సపరేటు

- ప్రజల పై పెత్తనం చేస్తూ పైసల్ వసూల్ చేస్తున్న వైనం
- కన్నూర్ కి బాస్ నేనేనంటూ ప్రచారం చేస్తున్న సామెల్
- కళ్యాణ లక్ష్మి రావాలంటే డబ్బులు ఇవాల్సిందేనని బెదిరింపులు
- అధికారులకు కూడా వాటా ఉందా..? లేకుంటే చర్యలేవి







కమలాపూర్ తెలంగాణ వాణి ప్రతినిధి ( సెప్టెంబర్ 21 )

జిల్లాలోనే ఆ గ్రామానికి ఒక మంచి పేరుంది. కాని ఆ గ్రామ పంచాయితీ లో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న మాట్ల సామేల్ అనే వ్యక్తి ఆడిందే ఆట గా మారిందని గ్రామ ప్రజల గుస గుసలు..పూర్తి వివరాల్లోకి వెళితే కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామ పంచాయతీలో మాట్ల సామెల్ అనే వ్యక్తి కారోబార్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ గ్రామంలో కళ్యాణ లక్ష్మికి అప్లై చేసుకోవాలంటే అతనికి వేలల్లో డబ్బులు ఇవ్వాల్సిందేనని లేకపోతె కళ్యాణ లక్ష్మి రాదనీ కొందరిని దబాయిస్తూ వేలల్లో డబ్బులు వసూలు చేస్తున్నాడని కొంతమంది వాపోతున్నారు. ప్రభుత్వం నుండి ఉచితంగా వచ్చే డబ్బులే కదా మీకెందుకు ఇవ్వాలని కొంత మంది కారోబార్ సామెల్ ని ప్రశ్నిస్తే నాకు డబ్బులు ఇవ్వకుండా మీకు ఎలా పని జరుగుతుందో నేను చూస్తా అని బెదిరింపులకు పాల్పడుతున్నాడని కొంత మంది గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. పింఛన్ లు అప్లై చేసుకోవాలన్నా అతనికి ముడుపులు ముట్టాల్సిందే. గ్రామ పంచాయితీ కార్యదర్శి కి కూడా వాటా ఇవ్వాలి అని ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ కార్యదర్శి కి ఉన్న మంచి పేరును సైతం దెబ్బ తీసేలా ప్రయత్నం చేస్తూ ప్రజల దగ్గర నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న కన్నూర్ గ్రామ పంచాయితీ లో పని చేస్తున్న కారోబార్ మాట్ల సామెల్ పై మండల అధికారులు చర్యలు తీసుకోని అతనిని విధుల నుండి తిలగించాలని బాధితులు కోరుకుంటున్నారు. కాని ఇంత జరుగుతున్నా మండల అధికారులు చూసి చూడనట్టు ఉండటం జిల్లా లో మండలం లో పేరున్న గ్రామం గా ఉన్న కన్నూర్ లో పేదల పొట్ట కొడుతూ అక్రమ వసూళ్లు చేస్తున్న కారోబార్ సామెల్ పై చర్యలు తీసుకోకుండా మండల అభివృద్ధి అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనేక ప్రశ్నలకు దారి తీస్తుంది.

# జర్నలిస్టులు సభ్యత్వం నమోదుచేసుకోవాలి

భూపాలపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి )

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) సభ్యత్వాన్ని తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు .జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉన్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అన్ని మండలాల్లో కూడా మండలానికి ఒక ఇన్ చార్జి ని నియమించి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. జర్న లిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలను ఇప్పించడం కోసం టి.యు.డబ్ల్యూ.జే (ఐ జే యు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్‌అలీ,కార్యదర్శి రామ్ నారాయణ లు ఎంతో కృషి చేసి తెలంగాణ మీడియా అకాడమీ చేర్మేన్ కే .శ్రీనివాసరెడ్డి ద్వారా జర్నలిస్ట్ లకు అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా తీపి వార్తని అందించబోతున్నారని తెలిపారు.అంతేకాకుండా జర్నలిస్టులకు అక్రిడేషన్ తోపాటు పని చేసే హెల్త్ కార్డలను ఇవ్వబోతున్నారని తెలిపారు.దిగజారిన మీడియా విలువలను కాపాడటం కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసి ,జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గంతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి తో నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కావున అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళనానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో జర్నలిస్టులు హాజరుకావాలని, నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతూ జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురాబోతున్న టీయూడబ్ల్యూజే(ఐజేయు)లో పనిచేస్తున్న ఎక్కువ మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోని యూనియన్ అభివృద్ధి కి సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్ సామంతుల శ్యామ్ లు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, టెమ్జూ అధ్యక్షులు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంతోమందికి స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (సెప్టెంబర్ 21) : బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం రోజున నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.తెలంగాణ కోసం కేసీఆర్ నాటి బి ఆర్ ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహణ కు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు.కేసీఆర్ , జయశంకర్ లతో పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.తెలంగాణ కోసం,బహుజన వర్గాల హక్కులు,రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.తెలంగాణ కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారి గౌరవార్థం హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారని గుర్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు.కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్,మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, నాయకులు నయీమోద్దీన్, సుంచు కృష్ణ, పరుశురాములు, విజయ్, రాజు, శ్రీధర్ రావు, జానకి రాములు, మహమూద్, కిట్టు, ప్రణయ్, మహేష్, రఘు, హసన్‌పర్తి మండల నాయకలు పావుశెట్టి శ్రీధర్, రజినీకాంత్,కుమారస్వామి,విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, వీర స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నమిలిగొండలో దారుణం

## తల్లిని కొట్టి చంపిన మతి స్థిమితం లేని కొడుకు

స్టేషన్ ఘనపూర్:సెప్టెంబర్ 21(తెలంగాణ వాణి ప్రతినిధి)

నిద్రలో ఉన్న కన్న తల్లిని నిలువునా కన్న కొడుకే ప్రాణం తీసిన దారుణ ఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండలో జరిగింది.నమిలిగొండ గ్రామానికి చెందిన సముద్రాల లచ్చమ్మ (65) అనే మహిళను ఆమె కుమారుడు సత్తయ్య కర్రతో కొట్టడంతో మృతి చెందినట్లు ఆమె సమీపబంధువులు తెలియ చేస్తున్నారు.ఒక ప్రమాదంలో గాయాలపాలై మతిస్థిమితం లేకుండా గ్రామాల,వీధుల వెంట తిరిగేవాడని సాయంత్రం ఇంటికి వచ్చిన కొడుకు సత్తయ్యకు అన్నం పెట్టి తల్లి నిద్రపోతున్న క్రమంలో కొడుకు సత్తయ్య గుతుప కట్టెతో తల నుజ్జు నుజ్జు అయ్యేలా కొట్టి చంపాడని, స్టేషన్ ఘనపూర్ పోలీస్ ధర్యాప్తు చేస్తున్నట్లు పాక్షిక సమాచారం తెలుస్తున్నది పూర్తి విషయం పోలీస్ ధర్యాప్తులో తేలవలసి ఉన్నది.

## రాశి సీడ్స్ వారి ప్రత్తి ప్రదక్షణ

భీమదేవరపల్లి: సెప్టెంబర్ 21 ( తెలంగాణ వాణి)

రాశి సీడ్స్ నూతన ప్రత్తి రకం స్విఫ్ట్ బిజి 2 ప్రత్తి పంట ప్రదక్షణను భీమదేవరపల్లి గ్రామ రైతు మారుపాటి చెన్నారెడ్డి చేనులో రైతులకు ఏర్పాటు చేయడమైనది. కంపెనీ టి ఎస్ ఎం రమణారెడ్డి రైతులతో మాట్లాడుతూ తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి ఇస్తూ, రసం పీల్చు పురుగులను, తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుంది అన్నారు. ప్రత్తి తీయుట సులభతరం అవుతూ రైతుకు పెట్టుబడి తక్కువ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ పిఓలు హరీష్, గడ్డి శ్రీనివాస్, భీమదేవరపల్లి,వంగర గ్రామ రైతులు 100 మంది పాల్గొన్నారు.



# ఎర్రవరం సొసైటీ

# అత్యవసర సమావేశానికి చైర్మన్ గైహాజర్

### సొసైటీ చైర్మన్ పై సంఘ సభ్యుల ఆగ్రహం.

కోదాడ: సెప్టెంబర్ 21(తెలంగాణ వాణి ప్రతినిది) కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం పిఎసిఎస్ కార్యాలయంలో ఇటీవల సంఘంలో జరిగిన అవకతవకల మీద పి ఏ సి ఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు సంఘం డైరెక్టర్ల ఆమోదం లేకుండా సి ఓ సస్పెండ్



చేస్తూ మెమో ఇవ్వడం పట్ల నిరసిస్తూ ఈరోజు సంఘ డైరెక్టర్లు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి చైర్మన్ ఆహ్వానించగా వారు గైహాజరైనారు ,వారు రాణి పక్షంలో సంఘ డైరెక్టర్లు సమావేశం ను యధావిధిగా నిర్వహించి తీర్మాన పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , సొసైటీ డైరెక్టర్ల ఆమోదం లేకుండా సిఓ సస్పెండ్ ను వెనక్కి తీసుకోవాలని రైతులకు న్యాయం జరగాలని సీఓను యధావిధిగా కొనసాగించాలని సొసైటీ చైర్మన్ కి తీర్మానం కాపీ పంపిస్తున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. సొసైటీలో అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, రుణమాఫీ రాని సభ్యులకు మాఫీ జరిగే విధంగా కొనసాగించాలని సంఘ డైరెక్టర్లు సంఘ సభ్యులు కోరారు. కొంతసేపు డైరెక్టర్లు, సంఘ సభ్యుల మధ్య వివాదం నెలకొంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి మాతృ పోషకాహార కార్యక్రమం.!

హుజూర్ నగర్: సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిది)

హుజూర్ నగర్ పరిధిలోని మల్లన్న నగర్ లో ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో విహెచ్ ఎన్డ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య అధికారి పుష్పలత పాల్గొన్నారు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు వయసుకు తగ్గ ఎత్తు ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను బరువులు తూచి పిల్లల పెరుగుదల లేని వారిని గుర్తించారు వారికి బాలామృతం అందించారు ప్రతిరోజు తీసుకునే ఆహారంచార్ట్ ద్వారా వారికి వివరించారు తల్లులకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి మాతృ పోషకాహార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు పిల్లల యొక్క ఎదుగుదలను వారి యొక్క మానసిక స్థితిని అనుదిన గమనిస్తూ అందుబాటులో ఉండే ఆశ వర్కర్ ని ఏ ఎన్ ఎం .ని సంప్రదించాలని తగిన ట్రీట్మెంట్ తీసుకోవాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దగ్గుపాటి శాంతారాజ్యం మాధవి జేరిన బేగం మనీ గాయత్రి కళ్యాణి కృష్ణవేణి గర్భిణీ స్త్రీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు



## కొండ లక్ష్మణ్ బాపూజీ ఘనంగా వర్ధంతి



టేకుమట్ల సెప్టెంబర్ 21 తెలంగాణ వాణి ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం లో బి సి కులాల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయంగా ఎదిగిన కాంగ్రెస్ పార్టీ మహా నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ మాజీమంత్రి వర్యులు, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ కారుడు,తెలంగాణా జాతిపితగా పిలవబడ్డ పద్మశాలి ముద్దుబిడ్డ స్వర్గీయ “శ్రీ కొండా లక్ష్మణ్” బాపూజీ 12 వ వర్ధంతి సందర్భంగా చేనేత సహకార సంఘాల నాయకులు,చేనేత కార్మికులు, మరియు పద్మశాలి కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫున వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం చేనేత కార్మికులకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అవార్డులు ఇవ్వడం ద్వారా చేనేత కళాకారుల ప్రతిభ ప్రపంచానికి తెలుస్తుంది అని, మొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఐఐహెచ్ టి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్మ్ టెక్నాలజీ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ప్రతిపాధించి పద్మశాలి ల పట్ల తన అంకిత భావాన్ని చాటాడు అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి యావత్ పద్మశాలి సమాజం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు వంగ నరేష్ మండల పద్మశాలి నాయకులు దూడం రాములు ,పోలు రమేష్, మాచర్ల రాజేష్, మచ్చగిరి సారయ్య ,మాచర్ల రాజమౌళి, పెంట రంజిత్ ,పెంట రమేష్ ,పెంట వేణు, కోమాకుల హనుమంతు, పల్లెవెన సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి



కోదాడ: సెప్టెంబర్ 21(తెలంగాణ వాణి ప్రతినిది). చిలుకూరు మండల కేంద్రంలో గల పాత చిలుకూరు గ్రామానికి సంబంధించిన కొండా ఎల్లయ్య కు గల రెండు గేదెలు శనివారం కురిసిన వర్ష ప్రభావం వల్ల పిడుగుపాటుకు అక్కడి కి అక్కడే మృతి చెందాయి.ఈ గేదెల విలువ సుమారు 1లక్ష 50వేల రూపాయలు ఉంటుందని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మాకు తగిన నష్టపరిహారం అందించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

జ్ఞాపకార్థం సిమెంట్



# విద్యార్థుల్లో సామాజిక సేవను పెంపొందించాలి : డాక్టర్ జ్యోతి

తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (సెప్టెంబర్ 21) :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రతి శనివారం నిర్వహించే పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంబీఏ విభాగం పరిసర ప్రాంతాలలో ఎన్సిసి ఎయిర్ వింగ్ విద్యార్థుల చేత చెత్త,చెదారం, కలుపు మొక్కలను తొలగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి అన్నారు.విద్యార్థులలో సామాజిక సేవ దృక్పథాన్ని పెంపొందించడం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, కళాశాలలో ప్రతి శనివారం పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగం అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సురేష్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ రమేష్, 50 మంది ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బెంచీలు ఏర్పాటు

కోదాడ: సెప్టెంబర్ 21(తెలంగాణ వాణి ప్రతినిది)

పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యములో మునగాల మండలం ముకుందాపురం గ్రామం నందు ఇమ్మడి మోహన్ రావు లీలావతి ల జ్ఞాపకార్ధం 15000/ రూపాయల విలువగల సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయటం జరిగింది.ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ.గ్రామం లో బెంచీలు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రజాసేవలో కూడా ఫౌండేషన్ ముందుండి నియోజకవర్గ స్థాయిలో సేవలు విస్తృత పరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, కార్యదర్శి ఇమ్మడి సతీష్ బాబు, గౌ సలహాదారులు సేకు శ్రీనివాసరావు, సభ్యులు బారీ వెంకన్న, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, చిన్న నర్సయ్య, వెంకట్ రెడ్డి, తుమ్మల శ్రీను, తాళ్ళపాక సైదులు, బాబు నాయక్, శనగని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత.

కోదాడ: సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిది)

కోదాడ పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్లకుంట గ్రామస్థుడు దానవీర అనే వ్యక్తి 3 పిజీ లు చేసినప్పటికీ కూడా ఉద్యోగ అవకాశాలు లేక అద్దె ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వరదల వల్ల ఇళ్లల్లోకి నీరు చేరి బియ్యం నిత్యవసర సరుకులు తడిచి పాడయిపోయిన విషయాన్ని తెలుసుకున్న పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు యస్ యస్ రావు ఫౌండేషన్ సభ్యులు యన్ఆర్ఐ లండన్ నకిరికంటి సత్య కిరణ్ అర్చన దంపతుల సహకారంతో దాన వీర కు నిత్యవసర సరుకులు అందజేశారు.

## స్వచ్ఛతా హి సేవ వ్యాసరచన పోటీలు

వనపర్తి/పెద్దమందడి, సెప్టెంబర్:21(తెలంగాణ వాణి ప్రతినిది)

పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామంలో శనివారం రోజు స్వచ్ఛతా హి సేవా ప్రోగ్రామ్ లో భాగంగా ప్రైమరీ స్కూల్ మరియు జడ్పీ హెచ్ఎస్ స్కూల్ లో వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు మెమెంటోలు ప్రశంసా పత్రాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ఎస్ ప్రిన్సిపాల్ బి.విష్ణు ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ భాగ్యలక్ష్మి గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటస్వామి టీచర్స్ ప్రశాంతి వెంకట్ నారాయణ శ్రీనివాసులు శేఖరా చారి మునీరుద్దీన్ దేవేందర్ మల్లయ్య రమేష్ గోపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లేట్లెట్స్ కూడా దానం చేయడానికి యువత ముందుకు రావాలి.!

హుజూర్ నగర్: సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిది)

మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ లో ఒక మహిళకు ఓ .పాజిటివ్ ప్లేట్లెట్స్ అత్యవసరం కాగా జన చైతన్య ట్రస్ట్ వారిని సంప్రదించగా వారు వెంటనే ప్లేట్లెట్స్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డోనర్ ట్రస్ట్ సభ్యుడు దగ్గుపాటి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు రక్తదానం తో పాటు ప్లేట్లెట్స్ కూడా ధైర్యంగా ఇతరులకు దానం చేయొచ్చు దీనివల్ల ఎవరికి ఎటువంటి హాని జరగదని అపోహలు వీడి ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల సేవా భావం కలిగి ముందుకు సాగాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు సాయి శివశంకర్ రమేష్ జయంత్ సాయి చంటి తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ ఆడుకునే స్థలాలను త్వరగా పూర్తి చేయాలి
### అదనపు కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి

చిట్యాల సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతిని)

దసరాకు బతుకమ్మ ఆడుకునే స్థలాలను త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు చిట్యాల మండలంలోని గ్రామపంచాయతీ లు మరియు చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్, వెంకట్రావుపల్లి, లో దసరాకు బతుకమ్మ, ఆడుకునే స్థలాలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట ఎంపిడిఓ ఎ.రామకృష్ణ , పంచాయితీ కార్యదర్శి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వ రక్షణ కల్పించాలి

భీమదేవరపల్లి: సెప్టెంబర్ 21 ( తెలంగాణ వాణి )

మెదక్ జిల్లా శివంపేట మండలం కాంతంపల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ములుకనూర్ లో విలేకరుల సమావేశంలో అన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. అహర్నిశలు కష్టపడి ఆర్థికంగా, శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పడుతూ దేశానికి అతి పెద్ద లిఖిత భారత రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ డు అన్నారు. అలాంటి భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాలను కూల్చడం, రాజ్యాంగ నిర్మాతకు అవమానం కలిగిస్తున్నదని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలు ఉన్నచోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేసిన దుండగులు ఎవరైనా కఠినంగా శిక్షిస్తూ చట్టపరమైన శాఖపరమైన కేసులతో పాటు ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 78 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గు చేటని అన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ ను కీర్తిస్తున్న తరుణంలో ఇలాంటి నీచమైన పనులు చేయడం బాధాకరమని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సంపత్, వేముల జగదీష్, మాడుగుల జయపాల్, ఇల్లందుల ప్రసాద్ పాల్గొన్నారు



# ఘనంగా 68వ ఎస్ జి ఎఫ్ చిట్యాల మండల స్థాయి క్రీడలు

చిట్యాల సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)




చిట్యాల మండలంలోని చల్లగరిగ ఉన్నత పాఠశాలలో ఘనంగా 68వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు నిర్వహించారు.మండల ఎస్ జి ఎఫ్ చైర్మన్ మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం సాధించిన క్రీడాకారుల జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు క్రీడలు ఆడవలసిందిగా క్రీడాకారులను కోరాడు.అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలు 450 మంది విద్యార్థులు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ,క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చిట్యాల మండల సబ్ ఇన్స్పెక్టర్ షాఖాన్ పాల్గొన్నారు.ఎస్ జి ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరంగి రమేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కవిత, కబడ్డీ క్రీడాకారుడు రబ్బాని, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రహీం పాష, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు వేల్పుల రాజ్ కుమార్, మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ తెడ్డు స్వరుపరాణి, ఫిజికల్ డైరెక్టర్లు బండి ప్రసాద్, సూదం సాంబమూర్తి, ఎన్. లింగయ్య, జి, శ్రీనివాస్, భాస్కర్, సమ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెన్నెల, ఉమా, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.